# BOARD OF SECONDARY EDUCATION (AP)
## SUMMATIVE ASSESSMENT – III
## TENTH CLASS SOCIAL STUDIES MODEL PAPER
## PAPER - I (TELUGU VERSION)

సమయం: 2 గం.45 ని. పార్టు – A & B గరిష్ఠ మార్కులు: 40

సూచన: ప్రశ్నపత్రం (A & B) చదువుకోవడానికి 15 నిమిషాలు, జవాబులు రాయడానికి 2.30 గంటలు కేటాయించారు.

సమయం: 2 గం.15 ని. పార్టు – A గరిష్ఠ మార్కులు: 30

### సెక్షన్ – I

సూచనలు: i) కింది నాలుగు ప్రశ్నలకు 1 – 2 వాక్యాల్లో సమాధానాలు రాయండి.

ii) అతిస్వల్ప సమాధాన ప్రశ్నలు.

iii) ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. $4 \times 1 = 4$

**1.** భారతదేశంలో మరణాల శాతం తగ్గి, జననాల శాతం పెరగడం వల్ల జనాభా విపరీతంగా పెరుగుతోంది. జనాభా పెరుగుదలను నియంత్రించాలంటే ఏం చేయాలో రెండు సూచనలివ్వండి.

**2.** విదేశీ పెట్టుబడి అంటే ఏమిటి?

**3.** ఒకే విస్తీర్ణం ఉన్న భూమి నుంచి ఉత్పత్తిని పెంచడానికి ఉన్న వివిధ పద్ధతులేవి?

**4.** కింది పటాన్ని పరిశీలించి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.




ఎ) వలసలు ఎక్కువగా జరుగుతున్న రాష్ట్రాలేవి?

బి) ఏ రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వలస వస్తున్నారు?

www.eenadupratibha.net

## సెక్షన్ – II

సూచనలు: **i)** కింది అయిదు ప్రశ్నలకు 4 – 5 వాక్యాల్లో సమాధానాలు రాయండి.

**ii)** స్వల్ప సమాధాన ప్రశ్నలు.

**iii)** ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు. **5 × 2 = 10**

**5.** కింది గ్రాఫ్‌ను గమనించి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




ఎ) ఏ సంవత్సరంలో స్త్రీల సంఖ్య, పురుషుల సంఖ్యకు దగ్గరగా ఉంది?

బి) స్త్రీల సంఖ్య, పురుషుల సంఖ్య కంటే తక్కువగా ఉండటానికి కారణం ఏమై ఉంటుందని మీరు భావిస్తున్నారు?

**6.** భూగోళం వేడెక్కడానికి మానవుడు ఎలా కారకుడవుతున్నాడు?

**7.** హివారే బజారులోని ప్రజలు, గ్రామాభివృద్ధికి చేసిన కృషిని వివరించండి.

**8.** పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం విద్యార్థులకు ఎలా ఉపయోగకరంగా ఉంది?

**9.** కింది పట్టికను పరిశీలించి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులివ్వండి.

**భారతదేశంలో పరిశ్రమల వారీగా కార్మికుల వివరాలు, 2009 - 2010 (%)**

| రంగం | నివాస స్థానం | | స్త్రీ, పురుషులు | | మొత్తం |
|---|---|---|---|---|---|
| | గ్రామీణ | పట్టణ | పురుషులు | స్త్రీలు | కార్మికులు |
| వ్యవసాయ రంగం | 68 | 8 | 47 | 69 | 53 |
| పారిశ్రామిక రంగం | 17 | 34 | 34 | 16 | 22 |
| సేవల రంగం | 15 | 58 | 19 | 15 | 25 |
| **మొత్తం** | **100** | **100** | **100** | **100** | **100** |

(ఎ) గ్రామీణ ప్రాంతాల్లోనే ప్రజలు ఎక్కువగా ఎందుకు నివసిస్తున్నారు?

(బి) స్త్రీలు ఎక్కువగా ఏ రంగంలో పని చేస్తున్నారు?

## సెక్షన్ – III

సూచనలు: **i)** కిందివాటిలో నాలుగు ప్రశ్నలకు 8 – 10 వాక్యాల్లో సమాధానాలు రాయండి.

**ii)** దీర్ఘ సమాధాన తరహా ప్రశ్నలు.

**iii)** ఈ ప్రశ్నలకు అంతర్గత వెసులుబాటు **(Internal Choice)** ఉంటుంది.

**iv)** ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు. **4 × 4 = 16**

**10.** జలసింధి గ్రామ ప్రజలు తమ ఊరు నుంచి తరలి వెళ్లడానికి ఎందుకు తిరస్కరించారు?

www.eenadupratibha.net

**(లేదా)**

హిమాచల్‌ప్రదేశ్‌లో పాఠశాల విద్య ముందంజలో ఉండటానికి కారణాలేమిటి?

**11.** నీరు అనేది 'ప్రవహించే ఉమ్మడి వనరు' అని గుర్తించే చట్టాలు, నియమాలు అవసరం. తాగునీటికి మొదటిస్థానం ఇవ్వడంతో పాటు పొందడం అనేది మానవ హక్కు కూడా. భూగర్భ జలాల వినియోగంపై పంచాయతీరాజ్ సంస్థలకు నియంత్రణ ఉండాలి.

పై పేరా చదివి ప్రశ్నకు జవాబు రాయండి.

ప్రశ్న: 'భూగర్భ జలాలు అందరికీ చెందిన వనరు'- వ్యాఖ్యానించండి.

**(లేదా)**

పట్టణీకరణ పెరగడం అంటే ప్రజల అవకాశాలు పెరగడం. ఆర్థిక కార్యకలాపాలు పెరగడం లాంటివే కాదు. దానివల్ల ఎన్నో సమస్యలు కూడా ఉత్పన్నమవుతాయి. పర్యావరణం దెబ్బతింటుంది. ఆరోగ్య సమస్యలకు, స్థానికంగా వాతావరణ మార్పులకు దారితీస్తుంది.

పై పేరా చదివి 'పట్టణీకరణ వల్ల ఉత్పన్నమయ్యే సమస్యల' పై వ్యాఖ్యానించండి.

**12.** హిమాలయాల వల్ల అనేక రకాల ప్రయోజలున్నాయి. అవి భారతదేశానికి ఎలా ఉపయోగపడుతున్నాయో తెలపండి.

**(లేదా)**

'ఆహార భద్రతా చట్టం' భారతదేశంలోని అత్యంత పేదలు కొందరు ఒకపూటైనా భోజనం చేసే అవకాశం కల్పించింది. ఈ చట్టం ఏం చెబుతుందో వివరించండి.

www.eenadupratibha.net

**13.** కిందివాటిని భారతదేశ పటంలో గుర్తించండి.

ఎ) 1. దక్కన్ పీఠభూమికి పశ్చిమ సరిహద్దుగా ఉన్న పర్వతాలు

2. ఒడిశా తూర్పు తీరంలోని సరస్సు

3. భారతదేశంలో అగ్నిపర్వతాల వల్ల ఏర్పడిన దీవి

4. ఉత్తరాఖండ్, సిక్కిం మధ్య ఉన్న పొరుగు దేశం

జ:




1. దక్కన్ పీఠభూమికి పశ్చిమ సరిహద్దుగా ఉన్న పర్వతాలు – పశ్చిమ కనుమలు

2. ఒడిశా తూర్పు తీరంలోని సరస్సు – చిల్కసరస్సు

3. భారతదేశంలో అగ్నిపర్వతాల వల్ల ఏర్పడిన దీవి – నార్కొండాం దీవి, బారెన్ దీవి

4. ఉత్తరాఖండ్, సిక్కిం మధ్య ఉన్న పొరుగు దేశం – నేపాల్

(లేదా)

బి) 1. నర్మదా నదిపై ఉన్న ఆనకట్ట

2. ఆదర్శ గ్రామ పథకానికి ఎన్నికైన గ్రామం

3. భారతదేశ దక్షిణాది అంచునున్న ప్రాంతం

4. పశ్చిమ బెంగాల్ రాజధాని

జ:




1. నర్మదా నదిపై ఉన్న ఆనకట్ట – సర్దార్ సరోవర్ ప్రాజెక్టు
2. ఆదర్శ గ్రామ పథకానికి ఎన్నికైన గ్రామం – హివారే బజార్
3. భారతదేశ దక్షిణాది అంచునున్న ప్రాంతం – ఇందిరా పాయింట్
4. పశ్చిమ బెంగాల్ రాజధాని – కోల్‌కతా

సమయం: 30 నిమిషాలు | పార్టు – B | మొత్తం మార్కులు: 10

## సెక్షన్ – IV

సూచన: సరైన జవాబును ఎన్నుకుని వాటికి ఎదురుగా ఉన్న బ్రాకెట్‌లో A, B, C, D లలో ఒకదాన్ని రాయండి.

$20 \times \frac{1}{2} = 10$

**14.** నీలగిరి పర్వతాలు, పడమటి కనుమలు కలిసే ప్రదేశం

A) అనైముడి B) ఉదగ మండలం C) కోయంబత్తూర్ D) గూడలూరు

**15.** మాధ్యమిక వస్తువులకు ఉదాహరణ

A) బియ్యం, రొట్టె B) గోధుమ పిండి, జొన్నపిండి

C) A, B D) ఏదీకాదు

**16.** ఉద్యోగ భద్రతలేని ఏ రంగంలో ఎస్సీ, ఎస్టీ వెనుకబడిన తరగతుల వారు అధికంగా ఉంటారు?

A) అవ్యవస్థీకృత రంగం B) వ్యవస్థీకృత రంగం C) పారిశ్రామిక రంగం D) అన్నీ

**17.** పట్టణీకరణ అంటే..

A) గ్రామాల్లో నివాసం ఉండటం B) నగరాలు, పట్టణాల్లో నివసించడం

C) పట్టణాల నుంచి గ్రామాలకు వెళ్లడం D) ఏదీకాదు

**18.** భారత దేశం నుంచి పశ్చిమ ఆసియాకు వలస వెళుతున్నవారు...

A) నైపుణ్యం ఉన్నవారు B) నైపుణ్యంలేని వారు

C) నైపుణ్యంలేని, కొంత నైపుణ్యం ఉన్న పనివారు D) అందరూ

★ కింది పట్టికను చదివి 19, 20, 21, 22 ప్రశ్నలకు జవాబులను బ్రాకెట్‌లో ఉంచండి.

**భారతదేశంలో కొన్ని కీలక ఖనిజాల తవ్వకం (వేల టన్నుల్లో)**

| ఖనిజం | 1997-98 | 2008-09 |
|---|---|---|
| బాక్సైట్ | 6,108 | 15,250 |
| బొగ్గు | 2,97,000 | 4,93,000 |
| ఇనుప ఖనిజం | 75,723 | 2,23,544 |
| క్రోమైట్ | 1,515 | 3,976 |

**19.** భారతదేశంలో అత్యధికంగా వెలికి తీస్తున్న ఖనిజం...

A) బాక్సైట్ B) బొగ్గు C) ఇనుప ఖనిజం D) క్రోమైట్

**20.** ప్రపంచీకరణ చోటు చేసుకున్న తర్వాత ఏ అవసరాలకు ఖనిజాలు తవ్వకం వేగంగా పెరిగింది?

A) స్థానిక అవసరాలకు B) ఎగుమతులకు C) A, B D) ఏదీకాదు

**21.** సరైనవి గుర్తించండి.

1) గనుల తవ్వకం వేగంగా వృద్ధి చెందడం వల్ల మనుషులకు నష్టం జరుగుతుంది.

2) గనుల తవ్వకం వల్ల పర్యావరణానికి మంచి జరుగుతుంది.

A) 1 సరైంది B) 2 సరైంది C) 1, 2 సరైనవే D) 1, 2 సరైనవి కావు

**22.** పర్యావరణానికి సంబంధంలేని ఉద్యమం-

A) చిప్కో ఉద్యమం B) గనుల తవ్వకం

C) నర్మదా బచావో ఆందోళనా D) దూబగుంట ఉద్యమం

**23.** జతపరచండి

1) భారతదేశ అక్షరాస్యత శాతం ఎ) 82.14

2) పురుషుల అక్షరాస్యత శాతం బి) 65.46

3) స్త్రీల అక్షరాస్యత శాతం సి) 74.04

A) 1-సి, 2-బి, 3-ఎ B) 1-ఎ, 2-బి, 3-సి C) 1-బి, 2-సి, 3-ఎ D) 1-సి, 2-ఎ, 3-బి

★ కింది పటాన్ని పరిశీలించి **24, 25** ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




**పీడనం, రుతుపవనాలు**

**24.** నైరుతీ రుతుపవనాలు ఎలా వ్యాపిస్తాయి?

A) తూర్పు నుంచి పశ్చిమానికి B) పశ్చిమం నుంచి తూర్పునకు

C) దక్షిణం నుంచి ఉత్తరానికి D) ఉత్తరం నుంచి దక్షిణానికి

**25.** ఈశాన్య రుతుపవనాల ప్రతాపానికి గురయ్యే డెల్టాలు

A) గోదావరి డెల్టా B) కృష్ణాడెల్టా C) కావేరి డెల్టా D) అన్నీ

**26.** సరైనదాన్ని గుర్తించండి.

1) హీత్రో విమానాశ్రయం లండన్‌లో ఉంది.

2) కైరో అంతర్జాతీయ విమానాశ్రయం న్యూయార్క్‌లో ఉంది.

3) సువర్ణ భూమి అంతర్జాతీయ విమానాశ్రయం థాయ్‌లాండ్‌లో ఉంది.

A) 1, 3 సరైనవి B) 1, 2, 3 సరైనవే C) 1, 2, 3 తప్పులే D) 1, 2 సరైనవి

**27.** బి.ఎం.ఐ > 25 - ఈ సూచిక దేన్ని తెలియజేస్తుంది?

A) పురుషుల్లో తీవ్ర శక్తి లోపం B) అధిక బరువు

C) ఊబకాయం D) B, C

**28.** నియంతలను తొలగించడానికి జరిగిన విప్లవాలను ప్రసార మాధ్యమాల్లో ఏమని పేర్కొన్నారు?

A) ఆసియా వసంతం B) అరబ్ వసంతం

C) యూరప్ వసంతం D) మాన్‌సూన్

**29.** 'జుగ్గి జోప్డి' అనేది

A) మురికి వాడల్లోని గుడిసెలు B) పట్టణాల్లోని భవంతులు

C) వ్యక్తి పేరు D) స్త్రీ పేరు

**30.** 'పర్షియన్ వీల్' అనేది

A) విద్యుత్ చక్రం B) గాలిమర

C) నీటిని పైకి తోడే పరికరం D) ఏదీకాదు

**31.** అభివృద్ధి సూచికలు

A) ఆదాయం, విద్య B) ఆదాయం, ఆరోగ్యం C) A, B D) ఏదీకాదు

**32.** భూమిని కొలవడానికి ఉపయోగించే ప్రామాణికం

A) హెక్టారు B) మైలు C) కిలోమీటరు D) అన్నీ

**33.** కిందివాటిలో దేన్ని ప్రపంచ బ్యాంకుగా వ్యవహరిస్తారు?

A) ఐ.బి.ఆర్.డి. B) ఐ.డి.ఎ. C) డబ్ల్యు.టి.డి. D) A, B

## పార్టు – B

### జవాబులు

14-D; 15-B; 16-A; 17-B; 18-C; 19-B; 20-C; 21-A; 22-D; 23-D; 24-C; 25-D; 26-A; 27-D; 28-B; 29-A; 30-C; 31-C; 32-A; 33-D.

www.eenadupratibha.net
www.eenadupratibha.net